# అంతరం

గోవిందరాజు సీతాదేవి

సాయంకాలం.

ఆరుగంటలు కావస్తోంది. మూర్తి ఆఫీసు నుంచి యింటికి వచ్చాడు. వాలుకుర్చీలో కూర్చుని జ్యోతి మాసపత్రిక చదువుతూ సర్వం మరచిపోయినట్లున్న భార్య రేణుకను చూశాడు. పూసిన తంగేడు పువ్వులా ఎర్రబడ్డ ముస్తాబు చెరగనివ్వని భార్యవైపు ఆరాధనగా చూస్తూ

"రేణూ మా అమ్మ దగ్గరనుంచి యీ రోజయినా వుత్తరం వచ్చిందా" అడిగాడు.

"లేదు."

"లేదూ! యెందువల్ల రాయలేదో!'

బట్టలు మార్చుకుని బాత్‌రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కొని ముందుగదిలోకి వచ్చినా 'జ్యోతి'లో నించి ముఖం తిప్పలేదు రేణుక.

"టీ వుందా రేణూ,"

"లేదు."

"పోనివ్వు. కాపిని మంచినీళ్ళివ్వు.

"తీసుకొని తాగకూడదూ!"

అద్దంలోకి చూసుకుంటూ తలదువ్వుకుంటూన్న భర్తని వెనకనుంచి చురచురా చూస్తూ అంది! మూర్తి విసురుగా వెనక్కి తిరిగాడు. రేణుక ముఖం తిప్పుకుంది.

మూర్తి చికాకును అణచేసుకునే ప్రయత్నం చేస్తూ

"చూడూ ఆ చల్లని మంచినీళ్లు నీ తమలపాకుల్లాంటి చేతులతో యిస్తే తాగాలని.

"................."

"భర్త అలిసిపోయి యింటికొస్తే టీ కాకున్నా కాపిని మంచినీళ్లు అర్ధాంగి చేతి నుంచి అందుకొని తాగితే తృప్తిలా వుంది కలుగుతుందని నీకు చాలాసార్లు చెప్పాను."

"గుర్తువుంది. కానీ... నాకు మహా బద్ధకంగా వుంది. లేవలేను."

"లేవద్దు కూర్చో" లోపలికెళ్ళి నీళ్లు తాగుతూ కేకపెట్టాడు.

"రేణూ యీరోజు ఏదో టిఫిన్ చేసినట్లున్నావు. నూనె బాణలో యింకా యిక్కనే వుంది."

"చేశాను కానీ నా ఫ్రెండ్స్ వచ్చారు. బాగున్నాయంటూ అన్నీ తినేశారు."

"తింటే తిన్నారుగానీ యీరోజు చాలా ఆకలిగా వుందోయ్."

"................."

"విన్పించలేదా?"

"విన్పించింది కానీ నేనిప్పుడు లేవలేను. ఏమీ చెయ్యలేను. ఈ శారీ నలిగిపోతుందండీ."

"ప్లీజ్ రేణూ.... ఆకలి."

"అంత ఆకలిగావుంటే వస్తూ వస్తూ ఏ హోటల్లోనయినా తినిరాకూడదూ!"

"తినచ్చు కానీ ఓ పాయింటు మర్చిపోతూంటావు. హోటల్‌కు వెడితే నేనొక్కడిని తృప్తిగా తింటాను. అదేనువ్వు యింట్లో చేస్తే యిద్దరం తినవచ్చు. డబ్బు ఆదా అవుతుంది. అలా ఆదా అయిన డబ్బుతో నువ్వు కావాలనుకున్నవన్నీ కొనుక్కోవచ్చునని."

"ఏడిసినట్లుంది వుపన్యాసం. నేను మాత్రం లేవనుగాక లేవను."

మూర్తికి మళ్లా కోపంవచ్చింది. భర్త అంటే భరించవల్సినవాడు. కనక కోపాన్ని తెచ్చుకోకూడదు అనుకుంటే చాలు బుస్సున వచ్చిన కోపం తుస్సనపోయి వూరుకుండి.

"కాస్త సెనగపిండి కలిపి వుల్లిపాయలు పకోడీలు నాలుగువేస్తాను, నీకూ యిష్టమేగా. చూడూ అలావచ్చి వంటగదిలో కూర్చొని కబుర్లు చెప్పు!"

"నాకు కబుర్లు రావు."

"నా దగ్గర రావుగానీ ఇరుగూ పొరుగూ అమ్మలక్కల దగ్గర అనర్గళంగా వస్తాయి!"

విసురుగా వంట గదిలోకి వెళ్ళాడు. రేణుక నల్లరాయిలా కూర్చుండి పోయింది. కానీ ముఖంలో గర్వంతోకూడిన నవ్వు మెరిసింది 'తిక్క కుదిర్చేశాను' అనుకొంది తృప్తిగా. వంగి వంటగదివేపుగా చూసింది. వుల్లిగడ్డలు తరుగుతోన్న మూర్తి కళ్ళనించి నీళ్ళు కారుతున్నాయి. భుజంమీది తువ్వాలుతో తుడుచుకుంటూ ముక్కు యెగబీలుస్తోన్నాడు.

వీళ్ళమ్మ ఆడపిల్లకిలా ఈ కొడుక్కి అన్ని వంటలూ నేర్పిస్తే నేర్పించిందిగానీ నాకు బలే సుఖంగా వుంది. కోపం తెచ్చుకున్నా చాలు మనిషి పిల్లిలా అయిపోతాడు లోలోపల సంతోషపడుతూ పైకి ముఖం సీరియస్‌గా పెట్టుకుని కూర్చుంది.

"రేణూ! రేపు శలవు కదూ! అందుకనీ సినీమాప్రోగ్రాం వేశాను. మా అప్పారావుతో టికెట్టు కూడా రిజర్వేషన్ చేయించమని చెప్పేశాను. ఏం సరేనా."

వంటగదిలో స్టవ్ వెలిగించి పకోడీలు వేయిస్తూ కబుర్లు మొదలుపెట్టాడు మూర్తి.

రేణుక ముఖం చిట్లించింది.

కాకిముక్కుకి దొండపండులా ఈయనతో సినీమాలకూడా తిరగాలి ఖేత్. మనస్సులో అనుకుని పైకి అంది. "నాకు వీలుకాదు. లక్ష్మితో మరో ఫ్రెండ్ ఇంటికి వెళ్లాలని ప్లాన్ వేసేసుకున్నాం."

"అరె.... యిప్పుడెలా!"

"ఎలా యేంవుంది? మీ అప్పారావుకి మేం రావడంలేదని కబురు చేసెయ్యండి."

"ఇదివరకు నాలుగుసార్లు ఇలా చేశాం. ఈసారి అలా వీల్లేదు. వెళ్ళితీరాలి."

"నాకు వీల్లేదు. వీల్లేదు."

మూర్తి నిట్టూర్చాడు.

ఇది నాకు భార్యకాదు. నేనే దీనికి భార్యని ఖర్మ. స్నేహితుడి చెల్లెల్ని ఈ దేశంలో యెవ్వరూ పెళ్ళాడకూడదు. పెళ్ళాడితే ఇలా రేణూలా నెత్తిన ఎక్కి పిండికొడతారు.

"రేణూ నేనెప్పుడు సినీమాకి రమ్మన్నా యిలా ఏదో ఒకసాకు చెప్తావు. మరి నన్నిలా ఆఫీసుకి పంపి యెదిరింటి లక్ష్మిగారితో లక్షల సినీమాలు చూడటానికి విసుగులేదూ."

రేణుక ముఖం గంటుపెట్టుకుంది.

"మీరూ ఎంచక్కా స్నేహిత తో వెళ్ళచ్చుగా!"

"పెళ్ళికాకముందు అలా వెళ్ళివెళ్ళి ర్ కొట్టింది."

రేణుక మూతి మూడువంకరలు తిప్పి ది. మూర్తి అదేం గమనించలేదు

"ఇడిగో పకోడీలు వేగటం చాలా! చి చూసి చెప్పు."

"ఊ ....వే లేవలేను."

"అంత బద్ధకం అయితే యెలా. ప్పు డై తే మనిద్దరమే. ఇకముందు పిల్ల ల్లా పుడితే యెలా."

"మనకి పిల్లలా! ఛీఛీ....నాకొద్దు.'

"రేణూ! అలా అన్నావంటే నాకో పం వస్తుంది. మనిద్దరం. మనకిద్దరు. అమ యీ అబ్బాయీ కావాలి. ఒవ్ చాలు ఆపైన ఫుల్ స్టాప్ పెట్టకుంటే సన్నడుగు,"

రేణుక వికారంగా ముఖంపెట్టి యి దడుగుల యెత్తేవున్న మూర్తివైపు లా చూసింది. మూర్తి రంగూ రూపం నే వుంటుంది కానీ అయిదడుగులే యెత్తువల్ల చాలా పొట్టిగా కన్పిస్తాడు. అతనికి ఆ పం తప్ప మరేంలేదు. ఈ ఒక్క పొట్టితన్ని భూతద్దంలోనించి చూస్తూ మనస్సులో అస హ్యాన్ని పెంచుకుంటూ దాన్ని అప్పుడప్పుడూ బైటికి అంటూ భర్త మనస్సుని య పరుస్తూవుంటుంది అందగత్తె కాకున్నా నాజూకుగా వుండి బట్టలలోనూ మేకప్‌లోనూ అందాన్ని తెచ్చుకున్న రేణుక.

మూర్తి ఇదేం పట్టించుకోడు. భార్య అనే మాటలని త్వరగా మర్చిపోవాలని ప్రయ త్నిస్తాడు. కానీ అది మనస్సులో ముల్లులా గుచ్చుకుని బాధ కల్గిస్తూనే వుంటుంది. అయితే ఆ బాధ రేణుకకి అర్థం అవదు. తన ధోరణి లోనే ఆలోచిస్తుంది. ప్రవర్తిస్తుంది.

"రేణూ పకోడీలు చూడు" ప్లేటులో తెచ్చాడు మూర్తి. రేణుక ఒక్కోటీ తింటూ జ్యోతి చదువుతోంది.

"ఎలా వున్నాయ్!"

"ఊ...."

మూర్తి ముఖం చిన్నబుచ్చుకుని వంట గదిలోకి వెళ్ళిపోయాడు.

"రేణుకగారూ రేణుకగారూ!" ఎదురింటి లక్ష్మి ఆదుర్దాగా లోపలకి వచ్చింది.

రేణుక చప్పున నిలబడింది.


"ఏమైంది లక్ష్మీ! ఏంటలా ఆదుర్దాపడు తున్నారు."


"నా క్లాస్‌మేట్ సరళ అని చెప్తానే అదీ అదీ కిరసనాయల్ పోసుకుని నిప్పంటించు కుందట. వళ్ళంతా కాలి చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నదట. హాస్పటల్లో చేర్చారుట. నే వెడుతున్నాను. కాస్త నాకూడా సాయంగా రారూ."

"అయ్యో అలాగా పదండి వెడదాం."

"మీ ఆయనతో చెప్పి రండి."

"అక్కరలేదు పదండి" చెప్పులు వేసు కుని పర్స్ తీసుకుని బైటకి వచ్చి ఆటో యెక్కేసింది. ఉబికి వస్తున్న కన్నీళ్ళని బల వంతంగా ఆపుకుంటూ కూర్చున్న లక్ష్మిని






అడిగింది రేణుక.

"సరళ యిలాంటి అఘాత్యం చెయ్యటానికి కారణం యేమిటంటారు."

"భర్త అనాచరణ. విచ్చలవిడితనం. తాగుడూ రేసులూ—ఎన్నో ...

"పాపం" జాలిపడిపోయింది రేణుక. ఆటో వేగంగా పరుగెత్తుతూనే వుంది.

* * *

హాస్పటల్లో వళ్ళంతా కాలి, జుట్టంతా రాలి వికృత రూపుతో చావు బ్రతుకులమధ్య కొట్టుమిట్టాడుతూ నరకబాధ పడుతూన్న సరళని యింక ఒక్క క్షణం కూడా చూడలేక కళ్లు గట్టిగా మూసేసుకుంది. చుట్టూచేరిన కొందరు గుసగుసలాడుతున్నారు. అవన్నీ రేణుకకు వినిపిస్తూనే వున్నాయి.

పాపం సరళ మంచిపిల్ల. అమాయకురాలు కనకనే పైపై మెరుగు చూసి ఈ చంద్రబాబుగాడిని పెళ్ళాడింది. తల్లిదండ్రులు ఒద్దు అని చెప్పినా వినక అందంగా హీరోలా వున్నాడని మురిసిపోయింది. కానీ ఒక్కరోజన్నా సుఖపడిందా?

చంద్రబాబు అన్నమాట చెవినపడేసరికి రేణుక వులిక్కిపడింది. కళ్ళు తెరిచి చుట్టూ వున్న వారివేపు పరీక్షగాచూస్తూ లక్ష్మి చెయ్యి పట్టుకుని లాగి అడిగింది.

"లక్ష్మీ సరళ మొగుడు ఏడీ?"

"అడుగో. భార్య ఇలాంటి స్థితిలో వున్నా నల్లరాయిలా చలించని ఒకకన్నీటిబొట్టుకూడా రాల్చని రాక్షసుడు. అతనే చంద్రబాబు."

రెండుచేతులూ ముఖానికి అడ్డం పెట్టుకుని కూర్చున్న చంద్రబాబుని పరీక్షగా చూస్తూ.

"బ్యాంక్‌లో వుద్యోగంచేసే చంద్రబాబు కదూ?"

"అవును అతనే, నీకు తెల్సునా?" ఆశ్చర్యంగా చూస్తూ అంది లక్ష్మి.

"ఇప్పుడుకాదు ఒకప్పుడు బాగా తెల్సు ... కానీ....కానీ...." అంత అందమైన చంద్రబాబింత కిరాతకుడు అనుకోలేదు. లోలోపల గొణుగుతూన్నట్లు అనుకుని చప్పున వెనక్కి తిరిగి బయటకి వచ్చేసింది. ఆటోని పిలిచి యెక్కేసింది. ఆటో ముందుకు దూసుకుపోతూవుంది. రేణుక గుండె వేగంగా కొట్టుకోసాగింది. ముఖమంతా చెమటతో నిండిపోయింది. సరళ రూపాన్ని చూసి వికలమైన మనస్సు మెల్లమెల్లగా స్వస్థత చెందుతూ తంలోకి తొంగిచూసింది.

రేణుక ఇంటర్‌లో వుండగానే తలిదండ్రులు పెళ్ళిప్రయత్నాలు ప్రారంభించారు.

"నాకిప్పుడే పెళ్లివద్దు" అనే కూతురు మాట అర్థంగాక తల్లిమొత్తుకుంది, తండ్రి రెగిఁటుకున్నాడు. ఏ పెళ్లి కొడుకూ నచ్చనే చెల్లెల్ని అన్నగారు నిలదీసి అడగాడు.

"అసలు నీకు మనస్సుంటే ఆ మనసులో ఎవన్నావుంటే మాకు చెప్పు" అని.

"నాలుగిళ్ల అవతల అద్దెకున్న బ్యాంకుద్యోగి చంద్రబాబుని ప్రేమించాను. అతనూ నన్ను ప్రేమించాడు. సినిమాలకీ, షికార్లకీ తిరిగాం కూడా. నే పెళ్లాడితే అతన్నే, లేకుంటే జీవితం అంతా కన్యగా వుండిపోతాను. అతనూ అంతే. ఇలాగని ఇద్దరం పక్కలో శపథం చేసుకున్నాం" అని తను ఆ ఏటే ప్రాణంపెట్టే అన్నకిచెప్పేసిందిరేణుక.

"ఈమాట చెప్పటానికి యింత ఆలస్యం చేశావేం... మా ప్రాణాలు తీశావే. నేవెళ్ళి ఆ చంద్రబాబుని కల్సుకువస్తాను. నువ్వు నిశ్చింతగా వుండు" అని అన్నగారు వెళ్లాడు.

మా అన్నయ్యకి నేనంటే ఆరోప్రాణం. కనుకనే నే కోరుకున్న చంద్రబాబుని తెచ్చి పెళ్ళిచేస్తాడు అనుకుంటూ కలలు కన్నది రేణుక. హుషారుగా వెళ్ళిన అన్నగారు తిరిగి వచ్చిన తర్వాత సీరియస్‌గా ముఖం పెట్టాడు.

ఏమయిందని అడిగితే జవాబు చెప్పలేదు. నాలుగురోజులు రేణుకి తెలియకుండా నే అక్కలూ తల్లీతండ్రీ అన్నా వదినా యేదో తర్క వితర్కాలు చేశారు. ఓరోజు హఠాత్తుగా పెళ్ళిచూపుల యేర్పాటు చేసి యీ మూర్తిని చూపించారు.

"అబ్బాయి వుద్యోగం మంచిదే. కుటుంబమూ మంచిదే. కాస్త పొట్టితప్ప మరో వంక లేదు" అన్నారు అందరూ. రేణుకకి అర్థమయింది. ఇంక అందరితోనూ పోట్లాడింది, ఏడిచింది, అన్నం తినకుండా ఉపవాసాలు చేసింది. ఎవరూ వులకలేదు. పలకలేదు. మూర్తితో పెళ్లి ఖాయం చేశారని తెల్సుకుని అన్నమీద విరుచుకుపడింది.

"చంద్రబాబుని కాకుండా ఈ సంబంధం యెందుకు చేస్తున్నావ్?" అంది అపరకాళిలా గర్జిస్తూ.


"చంద్రబాబునిగూర్చి పూర్తి వివరాలు తెల్సుకున్నాను రేణూ. అతనిలో అందం తప్ప మరో మంచిగుణం లేదు. అందానికి ఆకర్షణ వొక్కటే వుంటుంది. కానీ యీ అందానికి తోడు మంచి మనసుకూడా తోడు అయితే పూవుకి తావి అబ్బినట్లుంటుంది. అయితే యీ రెండూ ఒకే వ్యక్తిలోవుండడమన్నది చాలా అరుదమ్మా? పెళ్లంటే నూరేళ్ల పంట. ఈ పంటకు కావల్సిన అతి ముఖ్యమైనది అందంకాదు. అనురాగం ఆదరణలతో నిండిన మంచి మనసు. ఆ మంచి మనసు అతనిదగ్గిర లేదు అందుకే అతనితో నీ వివాహం జరగదు. అన్నీవుండి కాస్త పొట్టిగా కన్పిస్తూన్నా మంచిమనసున్న నా ఫ్రెండ్ మూర్తితో నీ పెళ్ళి ఖాయంచేశాం."

"అన్నయ్యా నాకీపెళ్ళి వద్దు...వద్దు....నా ఇష్టంలేనిపెళ్ళి చేయటానికి ప్రయత్నిస్తే బలవంతంగా చస్తాను" రోషంగాఅంటున్న చెల్లెలి వేపు శాంతంగాచూస్తూ చిరునవ్వు నవ్వాడు.

"రేణూ, నేచెప్పేది కాస్తవిను" అన్నాడు.

"వినను, విననుం."

"విని తీరాలి. చూడూ యీ మన భారతదేశంలో నూటికి తొంభయిమంది ఆడపిల్లలు యేదో ఒక విషయానికి చస్తానని బెదిరిస్తూనే వుంటారు. కారణాలు వేరయినా బెదిరింపు



మాత్రం ఇదే. ఈ బెదిరించే వా లో యే వక్కరో అన్నమాట నిజం చేస్తార తే. ఐనా పరిస్థితి ఏదయినావస్తే దాన్ని యెదిరి చి పోరా డాలికానీ చస్తానంటూ పాతకాలం పిల్లల్లా అనటానికి సిగ్గుండక్కర్లా. ఇలా నేవాళ్లు అంతా పిరికి పిల్లలంటాను అసమ కప్పు కునేందుకు ఈమాట ఆయుధంగావ ఎదటి వాళ్ళని గాభరా పెట్టి కావల్సినవి ధించు కోవాలనుకోవటం యీనాటి చ కున్న అమ్మాయిలు చేయవల్సిన పనికా కాదు. ఈమాట మరోసారి అవకు."

రేణుకకి యీమాటలతో కోపంపో యేడు పొచ్చింది. బెదిరింపుమాని బ్రతిమా గింది.

"అన్నయ్యా నాకీ పెళ్లి వొద్దు.'

"చూడమ్మా రేణూ, నీ కిష్టం పెళ్లి చేస్తూన్నాం. ఒప్పుకుంటాను. ఈ ల్లయిన తర్వాత నీ మనస్సుకి కష్టం కలిగి చచ్చి పోయే అవకాశం, హక్కూ నీ ప్పుడూ వుంటాయిగా. అలాంటప్పుడు ఆ చా కోసం అంత తొందరపడట మెందుకు? న్నాళ్లు వేచిచూడు. ప్రేమతో పెంచిన న్నయ్య యింత కటువుగా యెలా మాట్లా గలుగు తున్నాడు అనికదూ నీ ఆలోచన. రే గా ఈ నాటి నా నిర్ణయంలోని మంచి కొన్నా కైనా నీకు తప్పక తెలుస్తుంది. నువ్వప్పుడ సంతో షంతో వుక్కిరి బిక్కిరవుతూ 'అన య్యా' అంటూ రెండుచేతులూ చాస్తూ నా గ్గరకు వచ్చి వాలతావు. ఇది జరిగి తీరుతుం ."

"చాలు చాలు. సినిమాల్లో అన్న య్యలు చెప్పే డైలాగులు చాలు" అంటూ ి రుగా లేచి వెళ్లిపోయింది. ఒకటి రెం సార్లు ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నం సింది కూడా. ఒకరోజు రాత్రి బావిలో కూడా దూకాలని మెల్లగాలేచి వెడుతుంటే వెనుక నుంచి అన్నయ్య గొంతు వినిపించిం

"రేణూ! బావిలో ఊబి చాలా ంది. దిగవా వుక్కిరిబిక్కిరయిపోతావు. అన య్యా అని గావుకేకలుపెట్టినా నేనురాను. నీయి ం."

అంతే. తేలుకుట్టిన దొంగలా వెనక్కి వచ్చి మంచంమీద పడుకుండిపోయింది. ఒ రోజు తెల్లవారుజామున పెట్టి తీసుకొని బ టకు జారుకునే ప్రయత్నం చేస్తూంటే అ య్యా ఎలా పసికట్టాడో చప్పున లైటు వేశా ు.

"రేణూ! అర్థరాత్రుల్లో రోడ్లుమీద పిచ్చి కుక్కలు తిరుగుతూ వుంటాయమ్మా. టికి నీలాంటి అమాయకుల వాసన యిట్టే తెలిసి పోతుంది. చూడు బయటికి వెళ్లాలంటే గలే మంచి సమయం" అంటూండగానే ంట్లో అందరూ లేచారు. రేణుక చేతిలో ంచి సూట్‌కేసు జారి కింద పడిపోయింది. తెల్ల బోయి అందరూ చూస్తూ వుండిపోయారు. అన్నయ్యమాత్రం మెల్లిగా దగ్గరికొచ్చి భుజం మీద చెయ్యివేసి మెల్లిగా నడిపించుకుపోయి మంచంమీద పడుకోబెట్టాడు. తలమీద చెయ్యి వేసి ఆత్మీయంగా నిమురుతూ మౌనంగా కూర్చుండిపోయినఅన్నగారివడిలో తలవుంచు కుని వెక్కి వెక్కి యేడుస్తూ మాటయిచ్చింది. ''అన్నయ్యా నీ కళ్లనించి నేనుతప్పించుకోలే నని మరోసారి తెల్సింది నే చేసినపనికి నాకే సిగ్గుగా వుంది. మరెప్పుడూ ఇలాచెయ్యను.''

అన్నగారు బదులుచెప్పలేదు కానీ చాలా సేపు అలాగే దగ్గరగా కూర్చుండిపోయాడు. అంతే. నాలుగురోజులకే మూర్తితో పెళ్లి జరిగిపోయింది కొత్త కాపురం పెట్టారు. కానీ రేణుక ఏనాడూ మూర్తితో మనసు విప్పి మాట్లాడలేదు. మూర్తి యెంత ప్రయత్నిం చినా కారణం చెప్పలేదు రేణుక. మూర్తి ఆలోచనకి యే కారణమూ అందలేదు. అంతే. విసుగెత్తి వూరుకున్నాడు. తను మాత్రము భార్యను ప్రాణంగా చూసుకుంటున్నాడు. కోరినవన్నీ శక్తికిమించి కొనిస్తూనేవున్నాడు. అయినా రేణుక వుదాశీనంగా వుండటం మాన లేదు. ఇది బాధగా వుంటూనేవుంది. రోజులు జరిగిపోతూనే వున్నాయి.

రేణుక ఇల్లు సమీపించిన తర్వాతగానీ ఆలోచనల్లోంచి బయటపడలేదు. ఆటోకి డబ్బిచ్చి లోపలికి వచ్చింది. డైనింగ్ టేబిలు ముందు రెండు స్టీలుకంచాలుపెట్టి మంచినీళ్ల గ్లాసులుంచి కుర్చీలో కూర్చుని భార్యకోసం యెదురుచూస్తూ కునికిపాట్లు పడుతూ తలుపు చప్పుడు విని కళ్లుతెరచిన భర్త ముఖంలోకి అలాచూస్తూ నిలబడిపోయింది రేణుక. ఆ నాడు చంద్రబాబు అందానికే ప్రాధాన్యత యిచ్చి పెళ్లి చేసుకునివుంటే.... వుంటే.... సరళలా .... అవవల్సిన గతిపట్టి వుండేది. భగవాన్....కనులు గట్టిగా మూసుకుని క్షణం వణికిపోయింది.

వద్దు... వద్దు.... భగవంతుడులాంటి అన్నయ్య నన్నా స్థితిలోనుంచి రక్షించాడు. మంచి మనసున్న ఈ మూర్తి భర్తయాడు. ఇన్నాళ్లుగా యీయన్నెందుకు కించపరిచాను. వుహూ....యికెప్పుడూ అలా చెయ్యను. నే నంటే ప్రాణంపెట్టే....ఈయన మనస్సుకి బాధ కల్గించేపని ఏదీ చెయ్యను.

''రేణూ....ఆమెకెలావుంది'' అంటున్న మూర్తి దగ్గరకి అమాంతం పరిగెత్తింది. రెండు చేతులతోనూ చుట్టేసిన భార్యని తెల్ల బోయి చూస్తూ ''రేణూ........'' అన్నాడు యింకా యింకా హత్తుకుపోతూన్న భార్యని చూస్తూంటే మతిపోయింది మూర్తికి. ''మీకు ఆశ్చర్యంగావుంది నాకుతెల్సు కానీ మీవిలువ ఈ రోజునే తెల్సుకున్నాను. కారణం అడ క్కండి ప్లీజ్....''

''రేణూ! కారణం అక్కరలేదు. నువ్వు నా దగ్గరైనావు చాలు చూడూ మీ అన్నయ్య మనిద్దరినీ దీపావళికిరమ్మని టెలిగ్రామిచ్చాడు. వెడదామంటావా.''

''తప్పకుండా వెడదాం అండీ. మనిద్దరం వెళ్లాలి అన్నయ్య దగ్గరికి.'' అంటూ భర్త భుజంమీద వాలి కళ్లు మూసుకున్న రేణుకకి రైల్లో తా మిరిద్దరూ సంతోషంతో కేరింతలు కొడుతూ ప్రయాణిస్తూ అన్నగారిని చేరబో తోన్న దృశ్యం రంగురంగుల కలలా కన్పి స్తోంటే అలాగే వుండిపోయింది. రేణుకని చూస్తూ ఆకలిని మర్చిపోయాడు మూర్తి. □